క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే రాక

రేగొండ: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ నమునా ఇల్లు శంకుస్థాపన, కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు రానున్నట్లు మండల అధ్యక్షుడు ఇప్పకాయల నర్సయ్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సెల్ టవర్లను తొలగించాలి

భూపాలపల్లి అర్బన్: పట్టణంలోని కారల్ మార్క్స్ కాలనీ ఇళ్ల మధ్యలోని సెల్ టవర్లను తొలగించాలని కోరుతూ కాలనీవాసులు శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో టీపీఓ సునీల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో కలిసి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు క్యాతరాజ్ సతీశ్ మాట్లాడుతూ.. 25వ వార్డు పరిధిలో సెల్ టవర్ల వలన ప్రజల ఆరోగ్యాలు చెడిపోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కాలనీవాసులు జోసెఫ్, యాకూబ్‌పాషా, రాజేందర్, రజిత, సంధ్య, నాగచందన పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత



రేగొండ: మండలంలోని బుగులోని జాతరలో దేవేందర్ ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా .. పోలీసులు వివరాలు నమోదు చేసి సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించారు. కాగా, బాధితునికి ట్రైనీ ఎస్సై దివ్య శుక్రవారం అందజేశారు. ఎవరైనా సెల్‌ఫోన్ పోగొట్టుకున్నా , దొంగతనానికి గురైనా ఫోన్ వివరాలు సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలన్నారు.

'కాళేశ్వరం దేవస్థానం స్థాయి పెంచాలి'

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం దేవస్థానంను అసిస్టెంట్ కమిషనర్ హోదా స్థాయి ఆలయంగా పెంచాలని కాంగ్రెస్‌పార్టీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు లేతకరి రాజబాపు దేవాదాయశాఖ కమిషనర్ శ్రీధర్‌కు విన్నవించారు. శుక్రవారం ఆయన ఆలయానికి రాగా ఆయనకు వినతిపత్రం అందజేశారు. హోదా స్థాయి పెంచితే ఆలయం మరింత అభివృద్ధి జరుగుతుందని వివరించారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ

చిట్యాల: తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ 2025 నూతన క్యాలెండర్‌ను సివిల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీకాంత్ చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. రాష్ట్ర యూనియన్ కార్యదర్శి కట్కూరి నరేందర్, ప్రధాన కార్యదర్శి అంకం కిషోర్, సిబ్బంది సరోజన, దేవిక, విజయకుమారి, రాజేష్, రమణ, రఘు పాల్గొన్నారు.

టీపీయూఎస్ డైరీ..

చిట్యాల: తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం చిట్యాల మండల శాఖ ఆధ్వర్యంలో జడలపేట ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో ప్రధానోపాధ్యాయురాలు కె.వాసంతి చేతుల మీదుగా శుక్రవారం టీపీయూఎస్ డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కానుగుల రఘుపతి, ఉపాధ్యాయులు మధు, లావణ్య, రజిత, పావని పాల్గొన్నారు.

పరామర్శ

టేకుమట్ల: మండలంలోని ఆశిరెడ్డిపల్లి గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు జెట్టి మహేందర్ తండ్రి రాజయ్య ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి గౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, వైస్ ఎంపీపీ ఐలయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, మండల నాయకులు రఘు, నరేష్, మహేష్, చంద్రయ్య, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య



నరేష్(ఫైల్)

మొగుళ్లపల్లి: మద్యం మత్తులో పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని పెద్ద కోమటిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై అశోక్ కథనం ప్రకారం.. పెద్దకోమటిపల్లి గ్రామానికి చెందిన దొంగల నరేష్ (35) గత ఐదు సంవత్సరాల నుంచి మద్యానికి బానిసయ్యాడు. కాగా రెండు రోజుల నుంచి మద్యం తాగుతూ కుటుంబ సభ్యులతో గొడవ పడుతున్నాడు. సంక్రాంతి పండుగ ఖర్చు కోసం భార్య ఇంట్లో రూ.1500 ఉంచగా ఆ డబ్బులు తీసుకొని గురువారం మద్యం తాగి అతడి వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి పురుగుల మందు తాగాడు. పక్కన ఉన్న రైతుకు పురుగుల మందు తాగాను అని చెప్పడంతో నరేష్‌ను 108లో చికిత్స నిమిత్తం చిట్యాల సివిల్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు వరంగల్ ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడి భార్య వనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నాడు. మృతుడికి కుమార్తె, కుమారుడు ఉన్నారు.

రోడ్డుపైనే వారాంతపు సంత

- స్థలం లేక రహదారికి ఇరువైపులా అంగడి నిర్వహణ
- ఇబ్బంది పడుతున్న ప్రజలు
- ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులకు తప్పని తిప్పలు



సంతలో నిలిచిన వాహనాలు

చిట్యాల: మండల కేంద్రంలో ప్రతీ సోమవారం వారాంతపు సంతను రోడ్డుపైనే నిర్వహిస్తున్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చే వాహనాలతో పాటు వివిధ మండలాల నుంచి వచ్చే వాహనాలు ఈ దారి గుండానే పోవాల్సి ఉంటుంది. సంతకు వచ్చే వారు రోడ్డుపైనే వాహనాలను నిలిపి వేయడంతో రోడ్డు వెంట వేళ్లే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ట్రాఫిక్‌జామ్ కావడంతో వచ్చిపోయే వాహనాలకు దారి లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. కొన్ని సందర్భాల్లో వాహనాలకు దారి లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. మండలంలో 25 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ప్రతీ సోమవారం వివిధ కార్యాలయాలకు వచ్చిపోయే వారు ఇక్కడే కూరగాయాలు కొనుక్కోని వెళ్తుంటారు. దీంతో వ్యాపారస్తులకు వ్యాపారంతో పాటు వందలాది మందికి ప్రతీ వారం ఉపాధి కలుగుతుంది. సంత కోసం అనువైన స్థలం లేకపోవడంతో అనేక అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి సంత కోసం స్థలాన్ని కేటాయిస్తే వాహనదారులు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉంటుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సంతకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని పలువురు కోరుతున్నారు.

అవకతవకలకు పాల్పడితే చర్యలు

- అదనపు డీఆర్‌డీఓ మంజూలదేవి



సామాజిక తనిఖీలో పాల్గొన్న అధికారులు

మొగుళ్లపల్లి: ఉపాధిహామీ పనుల్లో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు డీఆర్‌డీఏ మంజూలదేవి తెలిపారు. శుక్రవా రం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన సామాజిక తనిఖీ ప్రజా వేదికలో ఆమె పాల్గొన్నారు. ఇటీవల గ్రామాల్లో చేసిన తనిఖీలకు సంబంధించిన వివరాలను పరిశీలించారు. గ్రామాల వారిగా జరిగిన అక్రమాలు, రికార్డుల్లో జరిగిన పొరపాట్లను డీఆర్పీలు సభలో వెల్లడించారు. ఆయా గ్రామాల పరిధిలో జరిగిన అవకతవకలపై ఈజీఎస్ సిబ్బందిని ఆమె ప్రశ్నించారు. సోషల్ అడిట్ జరుగుతుందని తెలిసినా తప్పులు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. సభ రాత్రి వరకు కొనసాగడంతో మంజూరైన నిధులు, అవకతవకలకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియరాలేదు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ హుస్సేన్, ఏపీఓ అలీం, క్వాలిటీ కంట్రోల్ అధికారి ధరమ్‌సింగ్, శ్రీనివాస్, కిరణ్, అంజయ్యగౌడ్, కుమార్ ఎస్ఆర్పీలు, టెక్నికల్ అసిస్టెంట్‌లు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

ఎగ్జామ్ సెంటర్ ఏర్పాటుపై హర్షం



శ్రీధర్‌బాబు ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

మల్హర్: మండలంలోని తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎగ్జామ్ సెంటర్ ఏర్పాటు కావడంపై మాజీ ఎంపీపీ మల్హల్‌రావు, కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం తాడిచర్ల జూనియర్ కళాశాలలో వార్షిక పరీక్ష కేంద్రం ఏర్పాటుకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శాఖ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఫ్లెక్సీకి కాంగ్రెస్ నాయకులు పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ.. మంత్రి ఇచ్చిన హామీ మేరకు పరీక్ష కేంద్రం ఏర్పాటు, ప్రధాన రోడ్డు నుంచి జూనియర్ కళాశాల వరకు రూ.30 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి, కళాశాల అభివద్ధి కోసం నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబుకు విద్యార్థులు, అధ్యాపకుల, తల్లిదండ్రుల తరుపున ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. కేశారపు చంద్రయ్య, ఇందారపు చంద్రయ్య, బొబ్బిలి రాజు గౌడ్, బూడిద రాజాసమ్మయ్య, రాగం రమేష్, మెరుగు రాజయ్య, కటకం మధుసూదన్, మెడగాని చంద్రమొగిలి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానం



ఉపాధ్యాయులతో విద్యార్థుల తల్లిదండ్రులు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు వారి తల్లిదండ్రులను పూలమాలలతో సత్కరించారు. ఈ సన్మాన మహోత్సవంలో పాల్గొన్న తల్లిదండ్రులు ఇలాంటి సమావేశాన్ని ఏర్పాటు చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాసిరి అన్నపూర్ణ, ఉపాధ్యాయ బృందానికి రుణపడి ఉంటామని తెలియజేశారు. అనంతరం హెచ్ఎం మాట్లాడుతూ.. పదవతరగతి విద్యార్థుల కోరిక మేరకు, వారి తల్లిదండ్రుల అనుమతితో ఈ సమావేశాన్ని నిర్వహించామన్నారు. ఉపాధ్యాయులు రాజేందర్ మాట్లాడుతూ ఈ సన్మాన మహోత్సవానికి అవసరమైన నిధులు సమకూర్చిన దాతలు గాంగూ నాయక్, రంజాన్, శ్రీరాం శ్రీనివాస్, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు శ్రీధర్, జ్యోతిలకు కృతజ్ఞతలు తెలిపారు.

పెరటికోళ్ల పంపిణీ



పెరటికోళ్లను పంపిణీ చేస్తున్న అధికారులు

మొగుళ్లపల్లి: వెలుగు మండల సమైక్య మొగుళ్లపల్లి ఆధ్వర్యంలో మహిళా శక్తి కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం పెరటి కోళ్ల పెంపకానికి ముందుకు వచ్చిన లబ్ధిదారులకు 60 యూనిట్‌లను స్థానిక ఎంపీడీఓ హుస్సేన్, ఆర్ఐ సురేందర్ రెడ్డి, ఏపీఎం రవివర్మ లబ్ధిదారులకు పెరటి కోళ్లను అందించారు. మండల సమైక్య అధ్యక్షురాలు మంజుల, సీసీలు గాజుల బాబురావు, బత్తిని శ్రీనివాస్, బత్తిని ప్రవీణ్, డీఎం తిరుపతి పాల్గొన్నారు.

మహాసభను విజయవంతం చేయాలి

- ఎమ్మార్పీఎస్ నాయకుడు మందకుమార్



కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

భూపాలపల్లి రూరల్: హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న నిర్వహించే లక్షలడప్పుల మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మందకుమార్ మాదిగ పిలుపునిచ్చారు. వేల గొంతులు లక్షల డప్పుల చప్పుళ్ల మహసభను విజయవంతం చేయడానికి సన్నాహక కళాకారుల రథయాత్రముగింపు సభ శుక్రవారం రాత్రి భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంద కుమార్ మాదిగతో, జయశంకర్‌భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జ్ అంబాల చంద్రమౌళి పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా పల్లెలో ఇప్పటికే వందలాది మంది డప్పులతో మహా ప్రదర్శనలు చేస్తున్నారని తెలిపారు. జనవరి 18న మంద కృష్ణమాదిగ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి సన్నాహక సమావేశానికి రానున్నారని తెలిపారు. స్థానిక ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

అమ్మతో వచ్చి.. మరో బస్సులో వెళ్లిన తనయుడు

- సీసీ కెమెరాలతో ఆచూకీ కనుగొని తల్లికి అప్పగింత



యువకుడిని తల్లికి అప్పగిస్తున్న పోలీసులు

పరకాల: సీసీ కెమెరాల సాయంతో మతిస్థిమితం లేని యువకుడి సమాచారం తెలుసుకున్న పరకాల పోలీసులు తల్లికి అప్పగించారు. వివరాలోకి వెళితే.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్.ఎం కొత్తపల్లికి చెందిన బిళ్లకంటి సుకోపాల అనే మహిళ మతిస్థిమితం లేని కుమారుడు విన్నును కరీంనగర్‌లోని వికలాంగుల వసతిగృహం నుంచి వారి స్వగ్రామానికి వెళ్లేందుకు పరకాలలో హుజూరాబాద్ బస్సు దిగి వారి గ్రామం బస్సు కోసం శుక్రవారం ఉదయం ఎదురుచూస్తున్నారు. కానీ కొద్దిసేపటికే విన్ను కనిపించకపోవడంతో బోరుమని విలపిస్తూ పోలీసులను ఆశ్రయించింది. దీంతో సీఐ క్రాంతికుమార్ ఆదేశాల మేరకు సీసీ కెమెరాల కంట్రోల్ రూం ఇన్‌చార్జ్ సుధాకర్, కానిస్టేబుల్ నాగరాజులు వెతికి మరో బస్సులో వెళ్లినట్లు గుర్తించారు. దీంతో ఆ బస్సు కండక్టర్, డ్రైవర్లకు సమాచారం అందజేసి మతిస్థిమితం లేని యువకుడిని తల్లికి అప్పగించారు. ఫిర్యాదు అందగానే ఆచూకీ తెలుసుకొని యువకుడిని తల్లికి అప్పగించిన హోంగార్డు, కానిస్టేబుల్‌ను సీఐ, ఎస్సై రమేశ్ అభినందించారు.

ఐ-పాస్ పుస్తకావిష్కరణ

భూపాలపల్లి అర్బన్: పదవ తరగతి విద్యార్థుల వార్షిక పరీక్ష నేపథ్యంలో ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్(ఎల్టా) ఆధ్వర్యంలో తయారు చేసిన ఐ-పాస్ పుస్తకాన్ని శుక్రవారం జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ ఆవిష్కరించారు. డీఈఓ కార్యాలయంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాలశౌరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎల్టా జిల్లా ప్రధానకార్యదర్శి గిరిధర్, ఉపాధ్యాయులు వీరన్న, నవనీత్, నరేందర్, అమరేందర్‌రెడ్డి, రమేష్, శంకర్‌రావు పాల్గొన్నారు.

విద్యుత్ మోటారు చోరీ

రేగొండ: వ్యవసాయ పొలం వద్ద విద్యుత్ మోటారును దొంగలించిన ఘటన మండలంలోని భాగిర్థిపేట గ్రామ శివారులో గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. భాగిర్థిపేటకు చెందిన నర్సయ్య శుక్రవారం పొలం వద్దకు నీరు పెట్టేందుకు వెళ్లగా విద్యుత్ వైర్లు కట్ చేసి, మోటార్ చోరీ చేసి ఉండటం గమనించాడు. రూ.40 వేలు నష్టం వాటిల్లిందని రైతు నర్సయ్య ఆవేదన వ్యక్తం చేశాడు దీంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధిత రైతు తెలిపాడు.

వైభవంగా ముక్కోటి ఏకాదశి



రేగొండ: పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర



మొగుళ్లపల్లి: ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం దేవస్థానంలోని శ్రీరామాలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహించారు. శ్రీ రామాలయంలోని సీతారామచంద్రస్వామి వార్ల ఆలయంలో ఉదయం 4.30 గంటలకు ఉత్తరద్వారం ద్వారా స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఏ.మారుతి, సూపరింటెండెంట్ శ్రీనివాస్, అర్చకులు రామాచారి, కృష్ణమూర్తిశర్మ, ఫణీంద్రశర్మ, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

రేగొండ: వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా కొడవటంచలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజామునే స్వామి వారి దర్శనార్థం భక్తులు బారులు తీరారు. భక్తులు ఉత్తర ద్వారం గుండా దర్శనం చేసుకున్నారు. భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెకటరమణారెడ్డి, దేవదాయ-ధర్మదాయ శాఖ రీజినల్ జాయింట్ కమిషనర్ రామకృష్ణ రావు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ మహేష్, అర్చకులు బుచ్చమా చార్యులు, శ్రీనాథచార్యులు, బీఆర్ఎస్ నాయకులు అంకం రాజేందర్, కుసుంబ రంజిత్, కరుణాకర్ రెడ్డి, పోగు సుమన్, గైని కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: మండలంలోని నైన్‌పాక గ్రామంలోని నాపాక ఆలయంలో ముక్కోటి ఏకదశమి సందర్భంగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్, మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్‌రెడ్డి, మాజీ నాపాక ఆలయ చైర్మన్ బీరువోలు రాంరెడ్డి, నాయకులు కట్టెకోల్ల రాజు, తోట్ల ఐలయ్య, కస్పాద సమ్మయ్య, రాఘవరెడ్డి, నక్క రాజు, నగేష్, ఏలేటి రాజు, రమేశ్ ఉన్నారు.

కాటారం: మండలంలోని కాటారం శ్రీ ఆనంద ధర్మ శాస్త అయ్యప్పస్వామి ఆలయంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 4.35 గంటలకు ఉత్తరద్వార గుండా స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. అంతకుముందు స్వామివారికి అయ్యప్ప భక్తులు అభిషేకంతో పాటు విశేష పూజలు చేశారు.

మొగుళ్లపల్లి: మండల వ్యాప్తంగా పలు ఆలయాల్లో శుక్రవారం వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు ఆలయాలకు అధిక సంఖ్యలో తరలి వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని మొట్లపల్లి అభయాంజనేయస్వామి దేవస్థానంలో శ్రీవెంకటేశ్వర ధార్మిక భజనమండలి ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు రంగాచార్యులు, కార్తీక్‌చారి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



కాళేశ్వరం: పూజల్లో పాల్గొన్న భక్తులు



కాటారంలో..

రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిరుపతి రావు



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రేగొండ: కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పోలుసాని తిరుపతిరావు అన్నారు. శుక్రవారం రైతుల సమస్యలపై తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్వేతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో యాసంగి, వానకాలం సీజన్‌లకు రూ.15 వేలు ఇస్తానని, అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన ఇప్పటివరకు రైతు భరోసా ప్రకటించలేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వెన్నంపల్లి పాపయ్య, మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ గాలిఫ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గనిరెడ్డి లింగారెడ్డి, జిల్లా, తిరుపతి రెడ్డి ఉన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



క్రీడాకారులకు బ్యాట్ అందజేస్తున్న నాయకులు

టేకుమట్ల: సంక్రాంతి సెలవులను పురస్కరించుకుని మండలంలోని అంకుషాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు కత్తి సంపత్ గౌడ్, తోట గట్టయ్య శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సెలవు దినాల్లో యువకులు చెడు వ్యసనాలకు బానిస కాకుండా క్రీడాలపై దృష్టి సారించడం అభినందనీయమన్నారు. దాతలు అందించిన టీషర్టులను, బ్యాట్‌లను క్రీడాకారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శాంతినికేతన్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ మియాపురం హరీష్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ పోతనవేణి ఐలయ్య, మాజీ సర్పంచ్ నందికొండ రామిరెడ్డి, ఆకోజు వేణు, డాక్టర్ రవి, క్రీడాకారులు రఘు, రాజేందర్, సందీప్, రమేష్, రాజు, అరుణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో సంక్రాంతి సంబురాలు



గణపురం: విద్యార్థులతో కలిసి పతంగులను ఎగురవేస్తున్న ఉపాధ్యాయులు



మల్హర్: ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు



చిట్యాల: సంబురాల్లో కస్తూరిబా విద్యార్థులు



రేగొండ: ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

చిట్యాల: మండలంలోని నైన్‌పాక, మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ, ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి ముందస్తుగా సంక్రాంతి సంబురాలు నిర్వహించుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రఘుపతి, ఆయా పాఠశాలలకు చెందిన ప్రధానోపాధ్యాయుడు పాముకుంట్ల తిరుపతయ్య, మేకల రమేశ్, సుమలత తదితరులు పాల్గొన్నారు.

గణపురం: మండలకేంద్రంలోని ఎంపీపీఎస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దూలం కుమారస్వామి గౌడ్, సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులు రంగురంగుల ముగ్గులను వేయడంతో పాటు పతంగిలను ఎగర వేశారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎంఈఓ ఉరుగొండ ఉప్పలయ్య బహుమతులను ప్రదానం చేశారు.

మల్హర్: మండలంలోని పెద్దతూండ్ల జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులు బహుమతులను ప్రధానోపాధ్యాయుడు తిరుపతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేగొండ: మండల కేంద్రంలోని వాణి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. విద్యార్థులు రంగవల్లులు వేశారు. ఉత్తమ ముగ్గులను పరిశీలించి పాఠశాల ప్రిన్సిపాల్ రజనీ కుమార్ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవేందర్, మధుకర్, సుమన్, మాలత, చైతన్య, ఉజ్వల, శిరోమణి, అబేధా, హైమా, శోభన్, తిరుపతి, రాజు, రవీందర్, రమేష్, ఐలయ్య, ఓంకార్, శశాంక పాల్గొన్నారు.


ఎస్సైల బదిలీ



తమాషారెడ్డి



రమేశ్



సాంబమూర్తి



సుధాకర్

భూపాలపల్లి అర్బన్: జిల్లా పరిధిలో వివిధ పోలీస్‌స్టేషన్లలో విధులు నిర్వర్తిస్తున్న పలువురు ఎస్సైలను బదిలీ చేస్తూ ఎస్పీ కిరణ్‌ఖరే శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. సీసీఎస్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఎం సాంబమూర్తిని భూపాలపల్లి ఎస్సై-1, జె.రమేష్‌ను పలిమెల, పలిమెల ఎస్సై తమాషారెడ్డిని కాళేశ్వరం , భూపాలపల్లి ఎస్సై సుధాకర్‌ను టేకుమట్లకు బదిలీ చేశారు.